# వారంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్

- 15 రోజుల్లో యాజమాన్య కోటా నోటిఫికేషన్
- ఉన్నత విద్యామండలి సన్నాహాలు
- యూనివర్సిటీల నుంచి అందని సీట్ల వివరాలు
- పూర్తిస్థాయి తనిఖీలు కాలేదంటున్న వీసీలు

సాక్షి, హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియకు రంగం సిద్ధమైంది. వారం రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశముంది. ఈ దిశగా ఉన్నత విద్యామండలి సన్నాహాలు చేస్తోంది. దీని తర్వాత యాజమాన్య కోటా సీట్ల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తారు. కన్వీనర్ కోటా సీట్ల భర్తీ మొదలైన వారం రోజుల్లో ఇది ఉండొచ్చని అధికారవర్గాలు చెబుతున్నాయి. జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల భర్తీకి జోసా ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చింది. మంగళవారం నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. జాతీయ కాలేజీల్లో సీట్లు వచ్చిన విద్యార్థులు రాష్ట్ర కాలేజీకి దరఖాస్తు చేస్తారు. వీరికి వచ్చే సీట్లను ఆఖరు వరకూ రిపోర్టు చేసి ఆపుతారు. కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఆఖరులో బీ కేటగిరీ కింద వీటిని అమ్ముకుంటాయి. దీన్ని అడ్డుకోవడానికి రాష్ట్ర ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ కూడా జోసాతో సమానంగా నిర్వహించాలని భావిస్తున్నారు.

**అందని వివరాలు**

కౌన్సెలింగ్ పోర్టల్‌కు ఆయా యూనివర్సిటీలు సీట్ల వివరాలు అందించలేదు. ఇది జరిగితేనే విద్యార్థులు ఆప్షన్లు ఇవ్వడానికి వీలుంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా 1.16 లక్షల ఇంజనీరింగ్ సీట్లున్నాయి. ఇందులో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. కౌన్సెలింగ్ పోర్టల్‌లో వీటి వివరాలను వర్సిటీలు నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకూ వర్సిటీలు ఈ ప్రక్రియను పూర్తి చేయలేదు. ప్రైవేట్ కాలేజీలకు విశ్వవిద్యాలయాలు అనుబంధ గుర్తింపు ఇస్తాయి. ఈ క్రమంలో కాలేజీలను వర్సిటీ అధికారులు తనిఖీలు చేస్తారు. ఇటీవల తనిఖీల్లో కొన్ని కాలేజీల్లో ఫ్యాకల్టీ సరిగ్గా లేదని తేలింది. ఏఐ, ఏఐఎంఎల్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఎమర్జింగ్ కోర్సులకు అర్హత గల అధ్యాపకులు లేరని గుర్తించారు. ఫ్యాకల్టీ సమకూర్చుకునేందుకు కాలేజీలకు కొంత సమయం ఇచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. అన్ని ఆధారాలతో ఫ్యాకల్టీ వివరాలు వచ్చిన తర్వాత ఆయా కోర్సులను కౌన్సెలింగ్ జాబితాలోకి చేరుస్తామంటున్నారు. త్వరలోనే ఇది పూర్తి చేస్తామని వీసీలు చెబుతున్నారు.




జేఎన్‌టీయూలో వీసీ టీకేకే రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు

జేఎన్‌టీయూహెచ్‌లో...

జేఎన్‌టీయూహెచ్‌లో 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలకు నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల దీర్ఘకాల పోరాటం, త్యాగాల ఫలితమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమంలో రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూహెచ్‌లో ..



**నవతెలంగాణ-కేపీహెచ్ బీ**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జేఎన్‌టీయూహెచ్ లో ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ లైబ్రరీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం పరిపాలనా భవనం వద్ద వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే యూసీఈఈ ఎస్‌టిహెచ్, యూసీఎంహెచ్ కళాశాలల్లోనూ జాతీయ జెండా ఆవిష్కరించారు.

## JNTUH celebrates twelfth Telangana Formation Day with grand patriotic fervour

HANS NEWS SERVICE
HYDERABAD

THE twelfth Telangana Formation Day celebrations were held with patriotic spirit and ceremonial grandeur at Jawaharlal Nehru Technological University Hyderabad on Tuesday. The event began with the garlanding of the B R Ambedkar statue at the University Library, followed immediately by floral tributes to Jawaharlal Nehru. The National Flag was then unfurled by Vice-Chancellor T Kishen Kumar Reddy at the Administrative Building, in the presence of Rector K Vijaya Kumar Reddy and Registrar K Venkateswara Rao. Addressing the gathering, the Vice-Chancellor said that the formation of Telangana fulfilled the long-held aspirations of crores of people, recalling the decades-long struggle marked by sacrifice, resilience, and unwavering determination. He noted that the movement for a separate state symbolised the people's conviction to secure identity, dignity, and self-determination.

T Kishen Kumar Reddy highlighted that JNTUH stands at the core of Telangana's knowledge ecosystem, contributing significantly to nation-building through technological innovation and quality education. He emphasised that the relentless efforts of the people have transformed Telangana into a pharmaceutical powerhouse, a global IT destination, and a state known for world-class infrastructure and a thriving startup environment. He urged all university stakeholders to renew their commitment to the institution's progress and the prosperity of Telangana. Directors, principals, teaching and non-teaching staff attended the celebrations. Formation Day events were also held at the University College of Engineering Science and Technology Hyderabad and the University College of Management Hyderabad.

# JNTU results

CITY BUREAU
Hyderabad

The Jawaharlal Nehru Technological University (JNTU)-Hyderabad on Tuesday declared the BTech III Year II Semester regular and supplementary examination results for April 2026.

A total of 19,735 students from affiliated colleges registered for the examinations, of whom 18,523 appeared and 11,253 passed, recording a pass percentage of 60.75, according to a press release.

The results have been made available on the JNTU-Hyd website, https://jntuhresults.in/, the release added.

నవభూమి

# జేఎన్‌టీయూహెచ్ బీటెక్ 3-2 ఫలితాలు విడుదల

- 60.75% ఉత్తీర్ణత..పరీక్షలకు 18,523 మంది విద్యార్థులు హాజరు
- యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలు లభ్యం
- వెల్లడించిన పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జి. కృష్ణమోహనరావు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూన్ 2:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ పరిధిలోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల బీటెక్ మూడో సంవత్సరం రెండో సెమిస్టర్ (3,2) రెగ్యులర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదలయా ్యయి. ఈ మేరకు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జి. కృష్ణమోహనరావు ఒక పత్రికా ప్రకటనలో పూర్తి వివరాలను వెల్లడించారు. ఇటీవల ఏప్రిల్ నెలలో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ల ద్వారా వెబ్‌సైట్‌లో ఫలితాలను చూసుకోవచ్చని సూచించారు. ఈసారి బీటెక్ 3, 2 సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన విద్యార్థుల హాజరు, ఉత్తీర్ణత వివరాలను వర్సిటీ అధికారులు పట్టిక రూపంలో విడుదల చేశారు. మొత్తం నమోదైన విద్యార్థులు 19,735, పరీక్షకు హాజరైన వారు: 18,523, అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులైన వారు: 11,253. మొత్తం ఉత్తీర్ణత శాతం: 60.75శాతం. ఈ పరీక్షల కోసం మొత్తం 19,735 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా.. వారిలో 18,523 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. హాజరైన వారిలో 11,253 మంది విద్యార్థులు అన్ని సబ్జెక్టులను విజయవంతంగా క్లియర్ చేసి, ఓవరాల్‌గా 60.75 శాతం ఉత్తీర్ణత నమోదు చేసినట్లు పరీక్షల విభాగం స్పష్టం చేసింది.

విద్యార్థులు తమ మార్కులు, మెమోల పూర్తి వివరాల కోసం జెఎన్‌టీయూహెచ్ అధికారిక వెబ్‌సైట్ (www.jntuh.ac.in) ను సందర్శించాల్సిందిగా పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జి. కృష్ణమోహనరావు ఈ సందర్భంగా కోరారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- ఘనంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి
- తెలంగాణ విజ్ఞాన పర్యావరణ వ్యవస్థకు వర్సిటీయే గుండెకాయ
- అమరవీరుల త్యాగాలు, ప్రజల దృఢ సంకల్పాన్ని స్మరించుకున్న ప్రముఖులు క్యాంపస్ పరిధిలో
- అనుబంధ కళాశాలల్లోనూ మిన్నంటిన ఉత్సవాలు





**భూమి శ్రీనివాస్ రెడ్డి, నవభూమి ప్రతినిధి, కూకట్ పల్లి, జూన్ 2:** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం లో మంగళవారం 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా యూనివర్సిటీ లైబ్రరీ ప్రాంగణంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వర్సిటీ పరిపాలనా భవనం (అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్) వద్ద ఏర్పాటు చేసిన ప్రధాన కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వర రావుల సమక్షంలో జాతీయ పతాకాన్ని అట్టహాసంగా ఆవిష్కరించారు.

**కోట్లాది ప్రజల కలల సాకారం: వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి**

ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోట్లాది మంది ప్రజల దశాబ్దాల కలలను సాకారం చేసిందని ఆయన కొనియాడారు. స్వరాష్ట్ర సాధన కోసం దశాబ్దాల తరబడి సాగిన నిరంతర పోరాటంలో తెలంగాణ ప్రజలు చేసిన అపూర్వ త్యాగాలను, వారి అచంచలమైన దృఢ సంకల్పాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం.. ఇక్కడి ప్రజలు తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సృష్టించుకోవడానికి, ఆత్మగౌరవాన్ని, స్వీయ-నిర్ణయాధికారాన్ని సాధించుకోవడానికి చూపిన పట్టుదలకు నిలువెత్తు ప్రతీక అని ఆయన స్పష్టం చేశారు.

ఐటీ, ఫార్మా రంగానికి గ్లోబల్ గమ్యస్థానం..

తెలంగాణ రాష్ట్ర విజ్ఞాన, సాంకేతిక పర్యావరణ వ్యవస్థకు జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయం ఒక గుండెకాయ లాంటిదని వీసీ అభివర్ణించారు. అత్యాధునిక సాంకేతిక జోక్యాలు, నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడం ద్వారా ఈ వర్సిటీ దేశ నిర్మాణానికి నిరంతరం విలక్షణమైన సేవలను అందిస్తోందని గర్వంగా ప్రకటించారు. స్వరాష్ట్రం సిద్ధించిన ఈ ఏళ్ల కాలంలో తెలంగాణ ప్రజలు రాత్రింబవళ్లు పడ్డ కష్టం, వారి అంకితభావం వల్లే నేడు మన రాష్ట్రం ప్రపంచంలోనే అగ్రగామి ఫార్మాస్యూటికల్ హబ్‌గా, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన గ్లోబల్ ఐటీ గమ్యస్థానంగా అవతరించిందన్నారు. అంతేకాకుండా, నూతన స్టార్టప్‌లు, వినూత్న ఆవిష్కరణలకు దేశంలోనే అత్యంత అనుకూలమైన ప్రదేశంగా తెలంగాణ రూపాంతరం చెందిందని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ విశ్వవిద్యాలయం మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి, తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి, శ్రేయస్సుకు తమ వంతు నిరంతర నిబద్ధతను చాటాలని ఈ సందర్భంగా వర్సిటీ భాగస్వాములు, అధ్యాపకులు, విద్యార్థులందరికీ ఆయన పిలుపునిచ్చారు.

అనుబంధ కళాశాలల్లోనూ మిన్నంటిన సంబరాలు..

ఈ ప్రధాన వేడుకల్లో విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ విభాగాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్‌లు, బోధన (టీచింగ్), బోధనేతర సిబ్బంది, కార్మిక సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఇదే ఉత్సాహంతో జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ లలోనూ 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూసీఈఎస్‌టీహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. నరసింహారెడ్డి, యూసీఎంహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సింధు తమ తమ కార్యాలయ భవనాల ప్రాంగణాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈయా సంబరాల్లో క్యాంపస్‌లోని విద్యార్థులు, పరిశోధకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని జెండా వందనం చేశారు.